Series : ΩQAΩA

SET-4

प्रश्न-पत्र कोड नं.
Question Paper Code No. **57**

रोल नं.
Roll No.

परीक्षार्थी कोड को उत्तर-पुस्तिका के मुख-पृष्ठ पर अवश्य लिखें ।
Candidates must write the Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **8** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **12** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నా పత్రంలోని వరుస సంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నా పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నా పత్రం ఉదయం 10.15 ని కు యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నా పత్రాన్ని చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.
- Please check that this question paper contains **8** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **12** questions.
- **Please write down the Serial Number of the question in the answer-book before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

*

# తెలుగు – తెలంగాణ
# TELUGU - TELANGANA

సమయం : *2 గంటలు* | మొత్తం మార్కులు : ***40***

*Time allowed : **2** hours* | *Maximum Marks : **40***

**General Instructions :**

1. This Question paper contains 4 sections. **A, B, C** and **D**. All Questions are compulsory and to be written in answer sheet only.
2. Section **A** has **1** Question with **3** inner questions. Attempt all **3** Questions. **(6 marks)**
3. Section **B** has **1** Question with internal choice. Attempt any **one (1)** Question. **(4 marks)**
4. Section **C** has **5** Questions with internal choice. Attempt all **5** Questions. **(10 marks)**
5. Section **D** has **5** Questions with internal choice. Attempt all **5** Questions. **(20 marks)**
6. Read the instruction given in the main question before writing the answer.

*

సూచనలు :

1. ఈ ప్రశ్నా పత్రం **ఎ, బి, సి** మరియు **డి** అనే **4** విభాగాలను కలిగి ఉంది. అన్ని విభాగాల ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
2. **'ఎ'** విభాగంలో ఒక ప్రశ్నలో **మూడు** అంతర్గత ప్రశ్నలు ఉంటాయి. మొత్తం **మూడు** ప్రశ్నలకు జవాబులు రాయాలి. **(6 marks)**
3. **'బి'** విభాగం అంతర్గత ఎంపికతో **ఒక** ప్రశ్నను కలిగి ఉంటుంది. ఏదైనా **ఒక** ప్రశ్నకు జవాబు రాయాలి. **(4 marks)**
4. **'సి'** విభాగంలో అంతర్గత ఎంపికతో **ఐదు** ప్రశ్నలు ఉంటాయి. మొత్తం **ఐదు** ప్రశ్నలకు జవాబులు రాయాలి. **(10 marks)**
5. **'డి'** విభాగంలో అంతర్గత ఎంపికతో **ఐదు** ప్రశ్నలు ఉంటాయి. **ఐదు** ప్రశ్నలకు జవాబులు రాయాలి. **(20 marks)**
6. జవాబులు రాసే ముందు ప్రధాన ప్రశ్నలో ఇచ్చిన సూచనలను చదవండి.

## విభాగం – 'ఎ'

I. కింది **అపరిచిత** గద్యాంశాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలను రాయండి. **2 × 3 = 6**

తెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యం అంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు సురవరం ప్రతాపరెడ్డి. మనకు దూరదృష్టి కలిగిన చరిత్రకారులు బహుతక్కువ. అటువంటి వారిలో ముఖ్యంగా మన తెలుగు వారిలో ప్రముఖ చరిత్రకారుడు, కవి, విమర్శకుడు, సంఘ సంస్కర్త సంపాదకుడు అయిన శ్రీ సురవరం ప్రతాపరెడ్డి గురించి ఈనాటి విద్యార్థులందరూ తెలుసుకోవాలి. ఆయన "హిందువుల పండుగలు", "ఆంధ్రుల సాంఘిక చరిత్ర" అనే పరిశోధనాత్మక గ్రంథాలు రచించి ఈతరం వారికి ఎంతో మేలు చేశారు. అంతే కాదు "గోలకొండ పత్రిక" సంపాదకుడుగా, గ్రంథాలయోద్యమనికి తెలంగాణలో నాయకుడుగా, సాహితీ సేవకుడుగా ప్రతాపరెడ్డి చేసిన సేవలు ప్రశంసనీయమైనవి.

తండ్రి నారాయణరెడ్డి ప్రతాపరెడ్డికి మొదటి గురువు. చక్కని దస్తూరి, చదువు మీద భక్తి, భవిష్యత్తుపై అచంచల విశ్వాసం, సూక్ష్మ గ్రహణశక్తి ప్రతాపరెడ్డికి తండ్రి నుండి అలవడినవే. 1924లో రాజా బహద్దూర్ వెంకటరామిరెడ్డి గారు ప్రతాపరెడ్డిని ఆహ్వానించి, "గోలకొండ పత్రిక" కు ఎడిటరుగా నియమించారు. అతితక్కువ సమయంలోనే ఆ పత్రిక సాంఘిక, సాంస్కృతిక, రాజకీయ రంగాలలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ప్రతాపరెడ్డి అనేక కలం పేర్లతో ఆ పత్రికలో వ్యాసాలు రాశారు. భావకవి, రామమూర్తి గద్వాల సిద్ధాంతి, వెర్రి వెంగళప్ప, చిత్రగుప్త, సంగ్రామసింహ, యుగపతి అనే పేర్లతో మూడు వేలకు పైగా వ్యాసాలు రాశారు.

ఆయన రాసిన "హిందువుల పండుగలు", మరియు "ఆంధ్రుల సాంఘిక చరిత్ర" లలో భారతీయ సంస్కృతి, మన పండుగలు, ఏ పండుగలకు ఏమి చెయ్యాలి, పూర్వం ఆ పండుగల ఎలా చేసేవారు, వారి స్థితిగతులు, వేష భాషలు, వాతావరణం, అనీ కళ్ళకు కట్టినట్లుగా రాయటం జరిగింది. "హైందవ ధర్మవీరులు" గ్రంథంలో అనేక మంది హిందూ రాజులు, వీరుల చరిత్రలు చాలా సరళంగా వివరించారు. 350 మంది తెలంగాణ రచయితల రచనలతో "గోలుకొండ కవుల సంచిక" అనే సంకలనాన్ని ప్రచురించారు. ఇప్పటికీ అది అపురూపమైనది.

**ప్రశ్నలు :**

(i) సురవరం ప్రతాపరెడ్డి గారు ఏయే కలం పేర్లతో గోలకొండ పత్రికలో వ్యాసాలు రాశారు ?

(ii) తండ్రి నుండి ప్రతాపరెడ్డికి అలవడిన గుణాలేమిటి ?

(iii) హిందువుల పండుగలు మరియు ఆంధ్రుల సాంఘిక చరిత్ర గ్రంథాలలో ప్రతాపరెడ్డిగారు రాసిన విషయమేమిటి ?

## విభాగం – 'బి'

II. కింద ఇవ్వబడిన **మూడు** ప్రక్రియలలో **ఒకదానికి** జవాబు రాయండి. **4 × 1 = 4**

(అ) **దిన చర్య**

మీ పేరు వినయ్, కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుచున్నారు. ఆగస్టు 15న స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని మీ పాఠశాలలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. మీరు ఆ పోటీలలో పాల్గొని ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు మిమ్మల్ని అభినందించారు. తల్లిదండ్రులు ఎంతో సంతోషించారు. ఈ సందర్భంగా మీకు కలిగిన భావనలను, సంతోషాన్ని దినచర్య రూపంలో రాయండి.

(ఆ) **వార్తా నివేదిక**

నీ పేరు సూర్య. నీవు హైదరాబాదులో నివసిస్తున్నావు. మీ ప్రాంతంలో మంచినీటి కొరత ఎక్కువగా ఉంది. దాని వలన మీ ప్రాంతంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ, ఆ సమస్యలను పరిష్కరించే విధానాలను తెలుపుతూ మీకు నచ్చిన దినపత్రికకు వార్తా నివేదికను తయారు చేయండి.

(ఇ) **లేఖా రచన**

మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న హర్షిత, (కోవిడ్ – 19) కరోనా అంటువ్యాధి సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ, నల్గొండలోని సావిత్రిబాయిపూలే బాలికా పాఠశాలలో చదువుతున్న తన మిత్రురాలు అనూషకు రాసినట్లుగా లేఖ రాయండి.

## విభాగం – 'సి'

III. కింది వానిలో **ఒక వాక్యం** నుండి సరైన పర్యాయపదాలను గుర్తించి రాయండి. **2 × 1 = 2**

1. పూర్వం రాజులు ఖడ్గం వీరత్వానికి, శౌర్యానికి, హుందాతనానికి ప్రతీకగా వాడేవారు. వారు శత్రువుల తలలను కృపాణంతో ఖండించేవారు. అయినను కత్తికన్నా కలమే మిన్న.
2. తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరు చేశారు. ఈ యుద్ధంలో ఎంతో మంది అసువులు బాసారు. కేంద్రం రాష్ట్ర ప్రజల సమరానికి తలవంచింది. తెలంగాణ సిద్ధించింది.

IV. కింది వానిలో **ఒక పద్యపాదానికి** గురు లఘువులను గుర్తించి, గణ విభజన చేసి ఆ పద్య నియమాలను రాయండి. **2 × 1 = 2**

1. తనకు ఫలంబు లేదని యెదం దలపోయడు కీర్తి గోరు నా
2. భూషలు గావు మర్త్యులకు భూరిమయాంగద తారహారముల్

V. కింది వానిలో **ఒక దానిని** స్వీకరించి విగ్రహవాక్యం రాసి, ఏ సమాసమో తెలిపి, లక్షణమును రాయండి. **2 × 1 = 2**

1. ముక్కంటి
2. సీతారాములు

VI. కింది వానిలో **ఒక జాతీయానికి** అర్థం రాసి, సొంత వాక్యంలో ప్రయోగించండి. **2 × 1 = 2**

1. అండదండలు
2. భగీరథ ప్రయత్నం

VII. కింది వానిలో **ఒక సామెతకు** అర్థాన్ని లేదా సందర్భాన్ని రాయండి. **2 × 1 = 2**

1. ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికెక్కినట్లు.
2. ఊళ్ళో పెళ్ళికి కుక్కల హడావిడి.

## భాగం – 'డి'

VIII. కింది వానిలో **రెండు** ప్రశ్నలకు **మూడు** లేదా **నాలుగు** వాక్యాలలో జవాబు రాయండి. **2 × 2 = 4**

1. ఆజంఖాన్ ఎవరు ? ఆయన గొప్పతనమేమిటి ?
2. గోలకొండ పట్టణానికి ఏయే వస్తువులు దిగుమతి అయ్యేవి ?
3. పత్రికల్లోని సంపాదకీయాలకు, సాధారణ వర్తాంశాలకు మధ్యనున్న భేదాలేవి ?
4. సంపాదకీయాలలోని భాష, శైలి ఎలా ఉంటాయి ?

IX. కింది వానిలో **ఒక ప్రశ్నకు** సమగ్రమైన జవాబు రాయండి. **4 × 1 = 4**

1. గోలకొండ పట్టణం పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.
2. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును జాతి చరిత్రలో ఒక అద్భుతమైన ఘట్టంగా ఎందుకు అనుకుంటున్నారో వివరించి రాయండి ?

X. కింది వానిలో **ఒక పద్యానికి** ప్రతిపదార్థం రాయండి. $4 \times 1 = 4$

1. ఊరూరం జనులెల్ల భిక్షమిడరో, యుండం గుహల్గల్గవో
   చీరానీకము వీధులందొరకదో, శీతామృత స్వచ్ఛవాః
   పూరం బేరుల బారదో, తపసులం బ్రోవంగ నీ వోపవో
   చేరం బోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా !

2. వేదపురాణశాస్త్ర పదవీ నదవీయసియైన పెద్దము
   త్తైదువ కాశికానగర హాటకపీఠ శిఖాధిరూఢ య
   య్యాదిమ శక్తి, సంయమివరా ! యిటు రమ్మని పిల్చె హస్తసం
   జ్ఞాదరలీల రత్నఖచితాభరణంబులు ఘల్లు ఘల్లనన్.

XI. కింది వానిలో **ఒక ప్రశ్నకు** సమగ్రమైన జవాబు రాయండి. $4 \times 1 = 4$

1. భిక్ష పాఠంలోని కథను మీ సొంత మాటల్లో రాయండి.
2. శతక పద్యాలలోని నీతులు నిత్యజీవితంలో ఎట్లా ఉపయోగపడతాయో విశ్లేషించి రాయండి.

XII. కింది ఉపవాచక ప్రశ్నలలో **ఒకదానికి** సమగ్రమైన జవాబు రాయండి. $4 \times 1 = 4$

1. వాలి సుగ్రీవుల విరోధం గురించి రాయండి.
2. రామరావణ యుద్ధాన్ని మీ సొంత మాటల్లో వివరించి రాయండి.
3. సీతాన్వేషణ వృత్తాంతాన్ని రాయండి.

---

*